మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 22-09-2025 | సంపుటి : 14 | సంచిక :107 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 22-09-2025 | Volume :14 | Issue:107 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


# ట్రంప్ నిర్ణయంతో షాక్

### తెలుగు టెకీల ఆవేదన వర్ణనాతీతం
### కేంద్రం అమెరికాతో చర్చలు జరపాలి
### హెచ్-1బీ వీసా ఫీజు పెంపుపై సీఎం
### వీసా ఫీజు పెంపుతో రాష్ట్రంపై ప్రభావం
### కేంద్రానికి లేఖ రాస్తాం : మంత్రి దుద్దిళ్ల



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (నమస్తే హైదరాబాద్)** హెచ్-1బీ వీసాల అంశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఉత్తర్వులు అన్ని వర్గాలను దిగ్భ్రాంతికి గురి చేశాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భారత్- అమెరికా మధ్య ఎన్నో ఏళ్లుగా ఉన్న సంబం?ధాల నేపథ్యంలో ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అభిప్రాయపడ్డారు. అమెరికాకు ఎంతో కాలంగా సేవలందిస్తున్న ఐటీ ఉ ద్యోగులు, నిపుణుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించాలని కోరారు. తెలుగు టెకీల ఆవేదన వర్ణనాతీతమన్న సీఎం రేవంత్.. సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ యుద్ధ ప్రాతిపదికన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. హెచ్-1బీ వీసాల అంశంపై స్పందించిన సీఎం రేవంత్ ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు. ఇక, హెచ్-1బీ వీసా ఫీజు పెంపు నిర్ణయంతో తెలంగాణపై తీవ్ర ప్రభావం ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏటా విదేశాల నుంచి భారత్‌కు వచ్చే మొత్తం నిధులు(రెమిటెన్స్)ల్లో 8.1 శాతం వాటా కలిగిన తెలంగాణ.. రెమిటెన్స్‌ల్లో దేశంలో నాలుగో స్థానంలో ఉందని తెలిపారు. ట్రంప్ నిర్ణయం వల్ల దేశంలో అత్యధికంగా నష్టపోయే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటనే విషయాన్ని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు. ట్రంప్ నిర్ణయాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ నష్టపోతున్నా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సచివాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడి ఆలోచన తీరు ఆయన ప్రియ మిత్రుడు మోదీకే బాగా తెలుసంటూ శ్రీధర్‌బాబు ఎద్దేవా చేశారు. 2024-25లో భారత్‌కు రికార్డు స్థాయిలో 135.46 బిలియన్ డాలర్ల రెమిటెన్స్ రాగా, ఇందులో అమెరికా వాటా 27.7 శాతమని తెలిపారు. ట్రంప్ తాజా నిర్ణయం వల్ల ఆ రెమిటెన్సులు తగ్గి మన విదేశీ మారక ద్రవ్య నిల్వపై ప్రభావం పడుతుందని చెప్పారు. ఈ విషయాలు తెలిసినా ముందస్తుగా అమెరికాతో సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం చొరవ చూపలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి మేల్కొని అమెరికాతో చర్చలు జరపాలని శ్రీధర్‌బాబు కోరారు.

# హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు..

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (నమస్తే హైదరాబాద్)** సికింద్రాబాద్ కస్తూర్బానగర్‌లో వరద ముంపునకు గురైన 1,500 కుటుంబాలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ నాలాలు క్లీన్ చేయటం లేదని విమర్శించారు. నగరంలో 7, 8 మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు చనిపోవడానికి కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని ఆరోపించారు.ప్రభుత్వం విఫలమైంది..

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. వరద ముంపు బాధితులను రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని మండిపడ్డారు. తలసాని తనవంతు సహాయంగా బస్తీ వాసులను ఆదుకుంటున్నారని తెలిపారు. నగరంలో రోడ్లు గుంతలమయం అయ్యాయి. గుంతలు పూడ్చే తెలివి లేదుగాని ఫోర్త్ సిటీ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముందు సిటీలో నాలాలు, రోడ్లు బాగు చేయాలంటూ హితవు పలికారు. పోర్టు సిటీ కాంట్రాక్టర్ల కోసం ఆరాటం ఎందుకని ఆయన ప్రశ్నించారు.

ఇంతకంటే బరితెగింపు మాటలు ఉంటాయా..?

కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు కాదట.. ఇంతకంటే బరితెగింపు మాటలు ఉంటాయా..? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తాము పార్టీ మారినట్లు ట్విట్టర్‌లో

2లో



# రేవంత్‌కు కిషన్‌రెడ్డి ఫోబియా

### ఓట్ చోరీ' అంటూ రాహుల్ భయాందోళనల సృష్టి
### కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సీబీఐ విచారణ కోరాలి
### జూబ్లీహిల్స్ ఎన్నికపై త్వరలో బీజేపీ ఎన్నికల కమిటీ
### మీడియాతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (నమస్తే హైదరాబాద్)** సీఎం రేవంత్‌కు ఇప్పటికే బీజేపీ ఫోబియా ఉండగా, తాజాగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫోబియా కూడా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్.. కిషన్‌రెడ్డిని, కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తున్నారని విమర్శించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావు మీడియాతో చిట్‌చాట్ చేశారు.

2లో



# విదేశీ వస్తువులను వదిలించుకోండి.



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (నమస్తే హైదరాబాద్)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. కొత్త %+ూ% రేట్లు రేపు, సెప్టెంబర్ 22న అమలులోకి వస్తాయన్నారు. తదుపరి తరం %+ూ% సంస్కరణలు, ఈ పొదుపు పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షలాది మందికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు మోదీ. నవరాత్రి మొదటి రోజున స్వావలంబన దిశగా ఒక పెద్ద అడుగు వేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రేపటి నుండి అందరికీ తీపి కబుర్లు అందుతాయన్నారు. పొదుపు పండుగ నుండి అందరూ ప్రయోజనం పొందుతారన్నారు. ఈ కొత్త రేట్లు అనేక వస్తువుల ధరలను తగ్గిస్తాయని, సామాన్యులకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. జీఎస్టీ అమలు తర్వాత ఇది అతిపెద్ద సంస్కరణగా భావిస్తున్నారు."జీఎస్టీని సంస్కరించాలనే ఈ నిర్ణయం స్వావలంబన భారతదేశం వైపు ఒక ప్రధాన అడుగు" అని ప్రధాని మోదీ జాతినుద్దేశించి అన్నారు. "జీఎస్టీ సంస్కరణ దేశంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. వివిధ పన్నుల కలయికగా ఉన్న మునుపటి పన్ను వ్యవస్థ సామాన్య పౌరుడికి మేలు చేస్తుంది. ప్రజా ప్రయోజనం కోసం, జాతీయ ప్రయోజనం కోసం జీఎస్టీని అమలు చేసాము. ఇప్పుడు దేశం డజన్ల కొద్దీ పన్నుల భారం నుండి విముక్తి పొందింది. 'ఒకే దేశం, ఒకే పన్ను' కల సాకారమైంది." అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

తగ్గిన జీఎస్టీ రేటుతో పౌరులు తమ కలలను సాధించుకోవడం ఇప్పుడు సులభం అవుతుందని ప్రధాని మోదీ అన్నారు. చాలా రోజువారీ వస్తువులు మరింత సరసమైనవిగా మారాయి. 99% వస్తువులపై ఇప్పుడు 5% మాత్రమే పన్ను విధించడం జరగుతుందని ఆయన అన్నారు. స్వతంత్ర భారతదేశంలోని ప్రధాన పన్ను సంస్కరణలు అన్ని రాష్ట్రాలను కలుపుకోవడం ద్వారా సాధ్యమయ్యాయని ప్రధాని మోదీ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాల ఫలితంగా దేశం ఇప్పుడు డజన్ల కొద్దీ పన్నుల నుండి విముక్తి పొందిందని ప్రధాని అన్నారు.

2014లో దేశసేవ చేసే అవకాశం మాకు ఇచ్చినప్పుడు, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా %+ూ%ని ప్రాధాన్యతగా చేసుకున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ప్రతి వాటాదారుడితో చర్చించాము, ప్రతి రాష్ట్రంలోని ప్రతి సందేహాన్ని పరిష్కరించాము. ప్రతి ప్రశ్నకు పరిష్కారాలను కనుగొన్నాము" అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ సంస్కరణలు భారతదేశ వృద్ధిని వేగవంతం చేస్తాయి, వ్యాపారం చేయడాన్ని సులభతరం చేస్తాయి. అభివృద్ధి కోసం పోటీలో ప్రతి రాష్ట్రాన్ని సమాన భాగస్వామిగా చేస్తాయి" అని ప్రధాని మోదీ అన్నారు.

మన వ్యాపారులు పన్నుల వలలో చిక్కుకున్నారు. %మీావీజు%లతో అనుబంధించిన వ్యాపారాల నుండి గొప్ప అంచనాలు ఉన్నాయి. మన చిన్న పరిశ్రమలు ఏమి ఉత్పత్తి చేసినా, అవి ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉండాలి" అని ప్రధాని మోదీ అన్నారు. దేశ ప్రజలను ఉద్దేశించి 19 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో, ప్రతి ఇల్లు స్వదేశీకి చిహ్నంగా మారాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. "నేను స్వదేశీని కొంటున్నానని గర్వంగా చెప్పండి" అని అన్నారు.

# ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు

## తెలంగాణ వ్యతిరేకం: ఉత్తమ్



**సూర్యాపేట, సెప్టెంబర్ 22 (నమస్తే హైదరాబాద్)** ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకమనితెలంగాణ ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఆల్మట్టి డ్యాం పై సుప్రీంకోర్టులో కేసు నడుస్తుందని చెప్పిన ఉత్తమ్.. ఢిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యాంపెంపుపై వ్యతిరేకమని వాదనలు వినిపిస్తానని వెల్లడించారు. కాళేశ్వరం

2లో

# కేఏ పాల్‌పై లైంగిక ఆరోపణలు.

హైదరాబాద్: ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆయనపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. పాల్ ఆఫీసులో పనిచేస్తున్న ఒక యువతి.. తనను లైంగికంగా వేధిస్తున్నారని షీ టీమ్స్‌ను ఆశ్రయించింది. లైంగిక వేధింపులకు సంబంధించిన ఆధారాలను షీ టీమ్స్‌కు అందచేసినట్లు బాధితురాలు తెలిపింది. ఈ నేపథ్యంలో షీ టీమ్ కేసును పంజాగుట్ట పోలీసులకు ట్రాన్స్‌ఫర్ చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# కొరడా ఝులిపించిన హైడ్రా..



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (నమస్తే హైదరాబాద్)** నగరంలో మరోసారి హైడ్రా తన కొరడా ఝులిపించింది. ఈ మేరకు కుత్బుల్లాపూర్‌లోని గాజులరామారంలో హైడ్రా బిగ్ ఆపరేషన్ చేపట్టింది. సర్వే నెంబర్ 307లో

2లో

## హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు..

పెట్టుకున్నారని గుర్తు చేశారు. పది మందిని పార్టీలో చేర్చుకున్నామని పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని కండువా కప్పుకున్నంత మాత్రాన పార్టీ మారినట్టు కాదని సీఎం సిగ్గు లేకుండా చెబుతున్నారని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలకు సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

బతుకమ్మ పండుగ వచ్చిందని, పండుగ పూట వీధి దీపాలైనా వెలిగేటట్టు చూడాలని హరీష్ రావు కోరారు. లోకల్ బాడీ ఎలక్షన్ పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదని ఆరోపించారు. మాటలకు ఎక్కువ, చేతలకు తక్కువ ఇది రేవంత్ పాలన అని ఎద్దేవా చేశారు. పండగ పూటైనా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి బతుకమ్మ పండుగను జరుపుకునేటట్టు చూడాలని కోరారు. వరదల్లో మునిగిపోయిన పంట పొలాలకు పరిహారం అందించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## రేవంత్‌కు కిషన్‌రెడ్డి ఫోబియా

బోగస్ ఓట్ల తొలగింపు బాధ్యత ఎన్నికల సంఘానిదే అని ఆయన స్పష్టం చేశారు. బోగస్ ఓట్ల సృష్టికర్త ఎంఐఎం పార్టీ అని, దానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతు ఇస్తున్నాయని మండిపడ్డారు. దేశంలో ఓటు చోరీ అన్న అంశమే లేదని, చాలా మందికి రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉన్నాయని తెలిపారు. 'ఓటు చోరీ వేరు, బోగస్ ఓట్లు వేరు. అసలు ఓటు చోరీ అన్న అంశమే ఉత్పన్నం కాదు. ఎందుకంటే, ఓటును ఎలా చోరీ చేస్తారు..? ఓటు హక్కు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. కానీ ఓటు తొలగింపు మాత్రం ఆన్‌లైన్‌లో సాధ్యం కాదని ఎన్నికల సంఘమే స్పష్టం చేసింది' అని వివరించారు. ఓటు చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశంలో భయాందోళనలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన నష్టానికి సంబంధించి మాత్రమే కాకుండా ఆ ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ కోరాలని రాంచందర్‌రావు డిమాండ్ చేశారు.జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ తర్వాత రాజకీయ నాయకులను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి త్వరలో బీజేపీ ఎన్నికల కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు రాంచందర్‌రావు తెలిపారు. ఆ కమిటీయే అభ్యర్థిని ఖరారు చేస్తుందని చెప్పారు. మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తేలేదని రాంచందర్‌రావు అన్నారు. ఉగ్రవాదం, వామపక్ష తీవ్రవాదం రెండూ ఒక్కటేనని స్పష్టం చేశారు. 'అప్పులు, అవినీతి, నిరుద్యోగంలో తెలంగాణ రైజింగ్' అని రాంచందర్‌రావు విమర్శించారు.

## ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు తెలంగాణ వ్యతిరేకం: ఉత్తమ్

ప్రాజెక్టుపై ఎంక్వయిరీ జరుగుతుందని, ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. తుమ్మిడి హట్టి, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నది జలాలలో తెలంగాణకి రావాల్సిన వాటా కోసం ఏ రాష్ట్రంతోనైనా పోరాడుతామని కూడా ఉత్తమ్ తేల్చి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కృష్ణానది, గోదావరి నది జలాల్లో( తెలంగాణకు రావాల్సిన వాటాలో అన్యాయం జరిగిందని ఉత్తమ్ ఆరోపించారు.

## కొరడా ఝులిపించిన హైడ్రా..

అక్రమ కట్టడాల కూల్చివేస్తుంది. భారీ పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. అయితే.. కూల్చివేతలను ఆపాలని స్థానికులు అడ్డుకున్నారు. దీంతో హైడ్రా అధికారులకు స్థానికులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్నో ఏళ్లుగా ఉన్న తమ ఇళ్ళను కూల్చి వేస్తున్నారంటూ.. బాధితుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవేందర్ నగర్, బాలయ్య బస్తీ, పోచమ్మ బస్తీలలో వందలాది ఇళ్లను అధికారులు నేలమట్టం చేశారు. అక్కడ ఉన్న ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు హైడ్రా అధికారులు స్పష్టం చేశారు.తాజాగా.. ఈ ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. గాజులరామారం సర్వే నంబర్ 307లో ఉన్న 317 ఎకరాల ప్రభుత్వ భూముల్లో కబ్జాలను తొలగిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ డిపార్ట్మెంట్, హైడ్రా, పోలీస్ విభాగం సంయుక్తంగా భారీ స్థాయిలో ఆపరేషన్ చేపట్టినట్లు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, స్థానిక రాజకీయ నాయకులు, అధికారులు ఆక్రమించిన వందల ఎకరాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. సుమారు 40 ఎకరాల్లో పేదలు నివసిస్తున్నారని పేర్కొన్నారు. స్థానిక రాజకీయ నాయకులు, పేదలకు అక్రమంగా 50, 100 గజాలుగా విక్రయించినట్లు విచారణలో బయటపడిందని చెప్పారు. గత 6 నెలల్లో అన్ని శాఖల అధికారులతో ఐదు సార్లు సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ అనుమతులు పొందిన తరువాతే ఇవాళ(ఆదివారం) ఆపరేషన్ చేపట్టినట్లు రంగనాథ్ స్పష్టం చేశారు.పేదల ఇళ్లు కూల్చవద్దని ఫీల్డ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు రంగనాథ్ తెలిపారు. పొలిటీషియన్స్ , రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అధికారులు ఆక్రమించిన భూమిలో ఉన్న కట్టడాలను మాత్రమే కూల్చీ ఆ భూమిని స్వాధీనం చేసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే కమర్షియల్ షెడ్లు, కాంపౌండ్ వాల్‌లు, గదులు కట్టుకొని ఆక్రమించిన భూములను కూడా తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. కొందరికి ఇచ్చిన పత్రాలు ఫోర్జరీ చేసిన నకిలీ పత్రాలుగా బయటపడడంతో సంబంధిత అధికారులు వాటిని రద్దు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. మొత్తం 275 ఎకరాల కంటే ఎక్కువ భూమిని తిరిగి స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ చేస్తామని ఆయన వివరించారు. ఈ భూముల అంచనా విలువ 12 నుంచి 15 వేల కోట్లుగా ఉంటుందని రంగనాథ్ వెల్లడించారు.

## ఎన్ ఆర్ ఐ కిరణ్ తల్లి ప్రధమ వర్ధంతి కి హాజరైన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** ఎన్ ఆర్ ఐ కిరణ్ తల్లి సావిత్రమ్మ ప్రధమ వర్ధంతి కార్యక్రమం సోమాజిగూడ లోని ఓ ప్రైవేటు హోటల్లో నిర్వహించారు. కార్యక్రమం కి హాజరైన హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ,ఎన్ ఆర్ ఐ శ్రీధర్, విజయ భాస్కర్, గడ్డం రవికుమార్ తదితరులు హాజరై సావిత్రమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. సావిత్రమ్మ ఆత్మ శాంతికు చేకూరాలని ప్రార్థించారు. ఎన్నారై కిరణ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు తీసుకువచ్చిన రెండు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ముస్లిం మైనార్టీ మహిళలు





**ఉప్పల్, సెప్టెంబర్ 21( నమస్తే హైదరాబాద్):** కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు రెండు కొత్త స్కీమ్ లు ఇంద్రమ్మ మైనార్టీ మహిళ యోజన, రేవంతన్న కా సహారా పథకాలను సద్వినియోగం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద ముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ ముస్లిం మైనార్టీ మహిళలు తో కలిసి రామంతాపూర్ ఇంద్ర నగర్ మజీద్ దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రఫీక్ మాట్లాడుతూ రెండు కొత్త పథకాలు ముస్లిం మహిళా వితంతువులు విడాకులు పొందిన వారు అనాధలు వివాహిత మహిళల కోసం ఇంద్రమ్మ మైనార్టీ మహిళా యువజన పథకం ఈ పథకం కింద రూ 50 వేల చొప్పున సాయం అందనుంది. రేవంత్ అన్న కా సహారా మీస్కిన్ కే లియే స్కీమ్ కింద ప్రభుత్వం ఫకీర్ దూదేకుల వర్గాలకు మేఫ్రెండ్ వెహికల్స్ అందించనుంది. ఈ స్కీం కింద ఒక్కొక్కరికి రూ లక్ష గ్రాంట్ మంజూర్ చేయనుంది కనుక ముస్లిం మైనార్టీ మహిళలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముస్లిం మహిళలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి, ఇంద్రమ్మ కమిటీ మెంబర్ గాయత్రి, షేక్ టాబ్బుస్సుమ్, షేక్ సమరీన్,ఫోజియా, షేక్ అస్మా, షేక్ ఆఫ్రీన్, మహమ్మద్ జాకరియా, ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షకీల, మహమ్మద్ నయీమ్, అబ్దుల్ మతిన్, ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ చిన్న, మహమ్మద్ మోసిన్, మహమ్మద్ సాదిక్, ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్వామి, సూరి, ఐకాన్, మధు, సుధాకర్ గుప్తా, ప్రసాద్, పాండా సాయి, ఇంద్రనగర్ బస్తీవాసులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల్ లో రక్తదాన శిబిరం

- ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణిందర్ ఆధ్వర్యంలో
- ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, రాష్ట్ర మహిళా బిజెపి అధ్యక్షురాలు శిల్పారెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో భాగంగా ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ను ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, మహిళా ముర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి భారతమాత చిత్రపటానికి పూలు వేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.తలసీమ వ్యాధిగ్రస్తుల చేయూత కోసం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి పెద్ద సంఖ్యలో యువకులు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సేవాపక్షం లో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని జన్మదిన వేడుకలు అటాసంగా కాకుండా పేద మధ్యతరగతి కుటుంబీకులకు వైద్య సేవలు వారికి అందించాలని నరేంద్ర మోడీ తెలిపారన్నారు. అందుకే అందులో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండో తారీకు వరకు డివిజన్లోని పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఆదివారం దాదాపు 72 మంది రక్తదానం చేశారని వారికి భారతీయ జనతా పార్టీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి , డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ , నామ శ్రవణ్ , కోశాధికారి దువ్వల రమేష్ , ఉపాధ్యక్షులు భవిష్ ప్రసాద్, యువమోర్చా నాయకులు ఆకుల రిషి, ఆడెపు రమేష్ , సీనియర్ నాయకులు చోలేటి బ్రహ్మాచారి, మీసాల జంగయ్య, గౌరిగ వెంకటేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మద్దెల పద్మ, మంగా శరత్ ముదిరాజ్ , స్రవంతి , వెంకట్ సాయి ముదిరాజ్, జయరాం, నవీన్, అరుణ్, అభిరామ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి నివాళులర్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు



**ఉప్పల్, సెప్టెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ క్రికెట్ స్టేడియంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టి పి సి సెక్రటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ నాగారం మండల నూతన అధ్యక్షుడిగా చిప్పలపల్లి నాగార్జున మహారాజ్ ఎన్నిక

**నాగారం నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 21)** ధర్మ సమాజ్ పార్టీ నాగారం మండల నూతన అధ్యక్షుడిగా చిప్పలపల్లి నాగార్జున మహారాజ్ ను మండల కేంద్రంలో ఆ పార్టీ జిల్లా కన్వీనర్ సూరెపెల్లి సైదులు మహారాజ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ధర్మ సమాజ్ పార్టీ నాగారం మండల నూతన అధ్యక్షుడిగా చిప్పలపల్లి నాగార్జున మహారాజ్, ఉపాధ్యక్షులుగా రావుల వినయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా పేరాల పెద్ద శ్రీనివాస్ మహారాజ్ ,కోశాధికారిగా పేరాల వీరేష్ మహారాజ్ ,కార్యదర్శులుగా బెల్లి వీరయ్య యాదవ్, కండె విజయ్ మహారాజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ ,ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు నిరంజన్ యాదవ్, విజయరామరాజు, కమిటీ సభ్యులు నాగరాజు అంజి వెంకన్న చందు నందు నవీన్ బన్నీ శివకుమార్ రామకృష్ణ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించిన ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్






హబ్సిగూడ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో విద్యుత్ తీగలు ఇళ్ళకు అనుకొని ఉ ండటం వల్ల ప్రస్తుత వర్షాకాలంలో సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆదివారం విద్యుత్ తీగలను మార్చి కేబుల్ వైర్లను మార్చాలని ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించారు.డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్, నవరంగ్ గూడ,వాసవి నగర్ కాలనీ వాసుల పిర్యాదును దృష్టిలో పెట్టుకొని వెంటనే సమంధిత అధికారులతో మాట్లాడిన అరుణ్ పటేల్ పనులు ప్రారంభించి పూర్తి చేయడం జరిగింది.హబ్సిగూడ డివిజన్ లో వెంకట్ రెడ్డి రెడ్డి నగర్ నవరంగ్ గూడా లో బిల్డింగ్ లకు ఆనుకొని మెయిన్ వైర్ ఉండడంతో వర్షాల కారణంగా షాక్ సర్క్యూట్ వస్తుందని బస్తివాసుల తెలియచేయడం తో మన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ వెంటనే స్పందించి ఆ పరిసరాలకు వెళ్లి పరీక్షించి అధికారులకు వివరించి తొలగించి కేబుల్ వైర్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కిషోర్, చేవెళ్లి, డిఎన్ సంతోష్, కె.రంజిత్, పవన్, బంగారం బి. వెంకటేష్, శ్రీను, చోట, నగేష్ రాములు లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరులను స్మరించుకుంటూ పెద్దలకు బియ్యం

- అమరుల త్యాగాలు చిరస్థాయిగా నిలుస్తాయి
- అమరవీరుల కుటుంబాలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలి
- ఉద్యమకారులకు గుర్తింపునివ్వాలి
- తెలంగాణ బతుకు పోరాటమే" బతుకమ్మ






**హైదరాబాద్, సెప్టెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను భవిష్యత్తు తరాలకు అందించడమే పెత్తరమాస రోజు అమరులకు బియ్యమిచ్చే కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడ్డారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అధ్యక్షతన గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు బియ్యమిచ్చే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ ఉ ద్యమ సమయంలో శ్రీకాంతాచారి ,యాదయ్య వంటి విద్యార్థుల బలిదానాల త్యాగఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. వారి త్యాగాలను, పోరాటాలను భవిష్యత్తు తరాలకు అందించడమే తమ ప్రధాన ఉద్దేశం అని ఆయన తెలిపారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు 25వేల పెన్షన్ ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రక్రియను ప్రారంభించాలని ఈ సందర్భంగా కోదండరాం ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ బతుకు పోరాటమే బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి కార్మిక విభాగం కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, బీసీ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎస. జస్వంత్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్, ఆషప్ప, తెలంగాణ ఉద్యమకారులు ఆనందం ,బండి రమేష్, ఆర్టీసీ జేఏసీ లాలయ్య, జన సమితి నాయకులు భద్రగామ ఆంజనేయులు, హనుమంతు రెడ్డి, విజయ్ కుమార్, తిరుమల్, రవి కాంత్, బట్టల రామచందర్, బాలరాజు, జహీర్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, జైపాల్ రెడ్డి, లక్ష్మణ్, సురేష్, రమేష్, హనుమంతు గౌడ్, మాణిక్యం, ఇస్మాయిల్, రసూల్, సుధాకర్, నాగభూషణం, యాదగిరి, కృష్ణ ,బల్వంతు ,రాజు, శేఖర్ మురళి అంజి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు





**నమస్తే హైదరాబాద్,సెప్టెంబర్21(ధర్మసాగర్):** తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు రూపం బతుకమ్మ పండుగ ధర్మసాగర్ లో వేణుగోపాలస్వామి గుడి ఆవరణలో ఘనంగా బతుకమ్మ సంబరాలు సంస్కృతిక సంప్రదాయాలను కులమత బేధాలు లేకుండా అందరూ కలిసి సంబరాలు జరుపుకున్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ






**ఘట్కేసర్ సెప్టెంబర్ 21 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాసవి టవర్స్ ఎదురుగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.


ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, రామ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకటరెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మైపాల్ రెడ్డి, రేసు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

వారు మాట్లాడుతూ ప్రతి నెల ఏదో ఒక తేదీన, 100 మంది కడుపునింపలనే ఉ ద్దేశంతో వచ్చామని, కార్యక్రమం విజయవంతం అవ్వడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు

### – ఆలయ కమిటీ చైర్మన్ బండారు వెంకట్రావు



**ఉప్పల్, సెప్టెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ మెయిన్ రోడ్ శ్రీ శ్రీ శ్రీ కట్టమైసమ్మ దేవాలయం లో ఈ నెల 22వ తేదీ సోమవారం నుండి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమవుతున్నట్లు ఆలయ చైర్మన్ బండారు వెంకట్రావు తెలిపారు. పది రోజుల పాటు ప్రతిరోజు అమ్మవారు వివిధ ఆభరణాలతో, వైవిధ్యమైన అలంకార రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించి, అమ్మవారి అనుగ్రహం పొందవలసిందిగా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నారు. ప్రతిరోజు అలంకరణ రూపాలను సామాజిక మాధ్యమాల ద్వారా మీకు పంచేందుకు ప్రయత్నిస్తామన్నారు. దేవాలయ ప్రత్యేక పూజలు, కార్యక్రమాల కోసం ధన సహాయం, వస్తు సహాయం, శ్రమదానం, భక్తి రూపంలో అందిస్తున్న సహకారం , హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని భక్తులు ఈ ఫోన్ నెంబర్ 9866612662,6309665666 లలో సంప్రదించి పూజ వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

## శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం,మహా మాయి దేవి విశేషపూజలు, అన్న ప్రసాద వితరణ



**ఉప్పల్ సెప్టెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం లో భద్రపద మాస మహాలయ అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంత చారి,బిక్షపతి,రాజగోపాల చారి, శ్రీనివాస్, విజయ్,ప్రశాంత్,పవన్, చోల్లేటి బ్రహ్మచారి,శ్రీనివాస్,శ్రీధర్,ప్రణవ్,రోహన్, పాలేర్ల గోపి,సతీష్, శ్రీనివాస్,దాసోజు ప్రవీణ్,శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు పనేంధర్,శామీర్పేట్ హనుమంత్ రెడ్డి, ఆకుల ఋషికేష్, నమ శ్రవణ్, శరత్,శ్రీనివాస్ గౌడ్, దువ్వ రమేష్,కృష్ణ రెడ్డి,పాలకూర్ష శ్రీనివాస్, నటరాజ్, సాగర్, ప్రవీణ్,కృష్ణ రెడ్డి,జగన్,యాపురం శ్రీనివాస్,గుండాల అనిల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా చారి,తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు,తురాయి దాస్,మహేష్,జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్,చారి,పాపయ్యగౌడ్,గురువయ్య గౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,భవాని శంకర్,లక్ష్మణ్,సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.



## రాహుల్ యాదవ్ మృతి తీవ్ర దిగ్భ్రాంతిని గురి చేసింది: కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

**ఉప్పల్, సెప్టెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో నివాసం ఉండే రాహుల్ యాదవ్ (23) విద్యార్థి అనారోగ్యం తో మృతి చెందడంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భౌతిక గాయానికి నివాళులర్పించారు. అతి చిన్న వయసులో రాహుల్ యాదవ్ మృతి చెందడం బాధాకరమైన విషయమని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్,హరీష్,దీపక్,అద్నాన్,బంటి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## లితెలంగాణ సంస్కృతికి పత్రిక, మన ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ

### –కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, సెప్టెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీ, రాఘవేందర్ నగర్ కాలనీలో జరిగిన ఎంగిలి పూల బతకమ్మ సంబరాలలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుతూ తిరొక్క పూలను అందంగా పేర్చి ఆటపాటలతో పూలను పూజించే అపురూప వేడుక మన బతుకమ్మ పండుగ అని పేర్కొన్నారు.
నేటి నుంచి మొదలయ్యే బతుకమ్మ వేడుకలను ఆడబిడ్డలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుతూ.... తెలంగాణ ప్రజలందరికీ ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## గోర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి శాంతి బైక్ ర్యాలీ



**ఘట్కేసర్ సెప్టెంబర్ 21 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘట్కేసర్ గోర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి అంబేద్కర్ కి పూలమాలవేసి, లంబాడి సమాజాన్ని ఎస్టీ జాబితా నుండి తొలగించాలని కొంతమంది నేతల సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ గోర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాలోత్ మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ఎస్టి జాబితాలో మేము ఎప్పటినుంచో ఉన్నామని, మేము ఇక్కడికి వలసవాదులమని చెప్తున్న వారికి తెలియజేయునది ఏమనగా మేము గత నాలుగైదు శతాబ్దాల నుంచి ఇక్కడే ఉన్నామని, ప్రతి గవర్నమెంటు ఫామ్ అవ్వడానికి మా సహాయ సహకారాలు ఉన్నాయని, లేనిపక్షంలో మా సహాయ నిరాకరణ ప్రతి ఒక్క లంబాడి, ప్రభుత్వని గద్దె దించే వరకు నిద్రపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రూపవత్ నరేష్, గుగులోత్ కిరణ్ నాయక్, డాక్టర్ పురుషోత్తం నాయక్, బి. వాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ కి 232వ నిత్య పూలమాల కార్యక్రమం



**ఘట్కేసర్ సెప్టెంబర్ 21 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 232వ నిత్యపూల మాల కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లకావత్ భీమ్లా నాయక్ ( ప్రెసిడెంట్, సప్తగిరి కాలనీ 2 నారపల్లి) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తాను మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ స్ఫూర్తిదాయకుడని, మనం పొందే హక్కు మొత్తం అంబేద్కర్ రాసిన దే అని, ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమం లో మేకల దాస్(అంబేద్కర్ యువజన సంఘం, ఘట్కేసర్), కే.నర్సింగ్ రావు, బండారి రాందాస్ (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం, ఇ డబ్లు ఎస్ కాలనీ), పద్దియా నాయక్, టి రాంచందర్, టి మంచా నాయక్, తాల్కా రాములు, ఎల్ శంకర్, మీసాల రాజేష్ కుమార్, డి ఆనంద్, ఎస్ కృష్ణం రాజు, ఇ విష్ణు, జి ప్రవీణ్, ప్రసాద్, తృప్తి, అభింద్య తదితరులు పాల్గొన్నారు.

# 12వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష


## ఘట్ కేసర్ బస్ స్టాండ్ లో రైతుల అర్ధ నగ్న ప్రదర్శన





**ఘట్కేసర్ సెప్టెంబర్ 21 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో 12వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష.
ఈ రిలే నిరాహార దీక్షలో బొచ్చెల నరసింహారెడ్డి, ఏం మల్లయ్య పాల్గొన్నారు.
మధ్యాహ్నం రైతులందరూ కలిసి అర్ధనగ్నంగా ఘట్కేసర్ బస్టాండ్ లో ప్రదర్శన నిర్వహించి బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ త్వరగా ఈ తెలంగాణ గవర్నమెంట్ ఘట్కేసర్ మండల రైతులకు రుణమాఫీ చేయాలని అంబేద్కర్కి పూలదండ వేసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, బొక్క కృష్ణారెడ్డి, బొక్క సురేందర్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి, కట్ట మధుసూదన్ రెడ్డి, బి రెడ్డి రవీందర్ రెడ్డి, సామల బాల్రెడ్డి, ఎర్రోళ్ల మురళి, వేముల మహేష్ గౌడ్, బుడిగే శ్రీనివాస్, భాను ప్రకాష్ రెడ్డి, కొమ్మిడి జైపాల్ రెడ్డి, పాల్గొని ఘట్కేసర్ మండల రైతులకు త్వరలో రుణమాఫీ అవ్వాలని అంబేద్కర్ కి వేడుకున్నారు.
ఈ సభకు సంఘీభావంగా సాల్వేరు బొట్టు రమేష్ ( హెచ్ఆర్సీ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా), రైతు రుణమాఫీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ కెనాల్ కాల్వ నుండి జెసిబి సాయంతో నీళ్లు తీసుకొచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు





దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) :మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు, దేవరుప్పుల మండల ధర్మపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రిజర్వాయర్ కెనాల్ కాలువ నుండి ఈరెంటీ, శాతాపురం, మాదాపురం, ధర్మపురం గ్రామ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జెసిబి సహాయంతో కాలువలలో ఉన్న చెట్ల పొదలు కంపచెట్లు జెసిబి తో తొలగించి కెనాల్ కాలవల్లో నీళ్లు తీసుకొచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణమూర్తి, మండల బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండిపల్లి యాకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవరాజు, కార్యదర్శి వెంకన్న, గ్రామ నాయకులు నూకల భిక్షం, ఖమ్మం పాటి యాకన్న, చిత్తలూరి నాగరాజు, రెడ్యానాయక్, మల్లయ్య, యువజన నాయకులు, సురేష్, మహేష్,శేఖర్, యూత్ అధ్యక్షుడు దౌపాటి అనిల్, తదితరులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగారంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

**తీరొక్క పూలతో పూజలు**

**బతుకమ్మ పాటలతో హోరెత్తిన గ్రామాలు**

**ఉత్సాహంగా పాల్గొన్న యువతులు, మహిళలు**

**ప్రపంచంలోనే పువ్వులను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ**

**నాగారం, నమస్తే హైదరాబాద్: (సెప్టెంబర్ 21)** పువ్వులను పూజించి ప్రకృతిని ఆరాధించే గొప్ప సాంస్కృతిక వైభవం బతుకమ్మ.ప్రపంచంలోనే పువ్వులను పూజించే ఏకైక పండుగ తెలంగాణ బతుకమ్మ పండుగ. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆదివారం సాయంత్రం 'ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు' ఘనంగా ప్రారంభం అయ్యాయి.ఊరు వాడ ఉయ్యాల పాటలు మారుమోగాయి.తొలిరోజు వేడుకల్లో..తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. నాగారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మహిళలు ఒకచోట చేరి 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములాయే సందమామ%ా%, 'చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చిన్న పెద్ద సంతోషంగా ఆడి పాడారు. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పుర ప్రముఖులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ముగిసిన అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు. బతుకమ్మ ఆడుకోవడానికి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశాల మేరకు స్థానిక అధికారులు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశారు. బతుకమ్మ వేడుకల్లో నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు సూచనల మేరకు ఎస్సై ఐలయ్య ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఎంగిలి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్

**ఉప్పల్, సెప్టెంబర్ 21 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్లో ఎంగిలిపూల బతుకమ్మ పండుగను డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్ డివిజన్లోని కాలనీవాసులతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 9 రోజులపాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా అంబరంగా సంబరంగా జరుపుకోవాలని సూచించారు. బతుకమ్మ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు చేశామని ఆమె. వెల్లడించారు. బతుకమ్మ నిమజ్జనం కోసం అవసరమైన ఏర్పాటు చేస్తున్నామని ఆమె వెల్లడించారు.



**నమస్తే హైదరాబాద్)** మార్కాపురం రైల్వే స్టేషన్ లో ఏడు గోవా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. దసరా ఉత్సవాల సందర్భంగా ఇతర రాష్ట్రాల నుండి రైళ్ల ద్వారా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం అక్రమ రవాణా జరుగుతున్న నేపథ్యంలో దానిని అరికట్టేందుకు ఎన్ఫోర్స్మెంట్, సీఐలు నరహరి, రామారావు, తన సిబ్బందితో దాడులు చేశారు. ఈ దాడుల్లో రైల్వే స్టేషన్లో బయట గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్ళిన ఏడు గోవా రాష్ట్రానికి చెందిన మద్యం సీసా నూటను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు...



# బతుకమ్మ పాటలు , నృత్యాలు ఆడపడుచుల ఐక్యతే తెలంగాణ ఆత్మగౌరవం

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చామంతి నరేష్





**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల పట్టణ కేంద్రంలో బతుకమ్మ సంబరాలు తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ అన్నారు. ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలతో బతుకమ్మ ప్రాంగణానికి బయలుదేరి వారు మాట్లాడుతూ బతుకమ్మ అనేది తెలంగాణ ఆడపడుచుల ఉత్సాహం, ఏకతా భావం సృజనాత్మకతకు ప్రతిబింబమని, మట్టి వాసనతో, పల్లె జ్ఞానంతో, పుష్పాల సౌందర్యంతో కలిసిన ఈ బతుకమ్మ పండుగలో మహిళలు ఒకరికొకరు అండగా నిలిచి, సమానత్వం, సహాకారం స్నేహభావం పెంపొందించుకుంటారని ఆడపడుచులు తమ ఆనందాన్ని వ్యక్త పరచు కుంటారని తెలిపారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతిలో పకృతి పట్ల గౌరవం, పూల పట్ల అనురాగం, మాతృత్వం పట్ల భక్తి కలిసిన ఆధ్యాత్మిక పరంపరగా ఉండడమే బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. తెలంగాణ పల్లెల నుంచి, పట్టణాల దాకా, చిన్నపిల్లల నుంచి, పెద్ద వాళ్లదాకా, స్త్రీలు సమైక్యంగా ఆడి పాడే బతుకమ్మ పండుగలో తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం, ఐక్యత, ఆనందం, ఒకే వేదికపై పంచుకోవడం ఆనందదాయకమని తెలిపారు. బతుకమ్మ పండుగలు ప్రతి మహిళ తనకున్న ఆనందాన్ని తనకున్న ఆత్మవిశ్వాసాన్ని, సమాజంలో తనకున్న స్థాయిని తెలియపరుస్తుందని అన్నారు. ఆడబిడ్డలు అందరు ఒకే వేదిక దగ్గరికి వచ్చి వలయం కట్టి, కలిసి ఆడడం, పాడడం ద్వారా సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి పట్టణ కేంద్రంలో ఉన్న తెలంగాణ బతుకమ్మ ఆడపడుచులు అందరూ పాల్గొన్నారు.

# తొమ్మిది రోజుల పాటు ఘనంగా బతుకమ్మ పండుగ

## మా తల్లి బతుకమ్మ శివరాత్రి మీనా



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన శివరాత్రి మీనా మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిని ప్రతిబింబించేలా మహిళలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా బతుకమ్మని పేర్చేందుకు ఒకరోజు ముందే రకరకాల పువ్వులను సేకరించి అమావాస్య నుంచి ప్రారంభం అయ్యే ఈ సంబరాలు తొమ్మిది రోజులపాటు ఘనంగా జరుపుకుంటారు. పకృతితో మామేకమై ఈ పండుగను చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. గునుగు తంగేడు పట్టు కుచ్చు బంతి చామంతి వంటి రంగు రంగుల పువ్వులతో బతుకమ్మగా పేర్చి మహిళలంతా ఒకే చోటకు చేరి ఆడి పాడుతూ ఉంటారు.వాటిని నీటిలో వేసి నిల్వ చేస్తారు. ఇలా ఒకరోజు నిద్ర చేసిన పువ్వులతో బతుకమ్మ మొదటి రోజున పేరుస్తారు. అందుకనే కొన్ని ప్రాంతాల్లో ఎంగిలి పువ్వుల బతుకమ్మ అని కొన్ని ప్రాంతాలలో తిన్న తర్వాత బతుకమ్మను పిలుస్తారట. తొలి రోజున బతుకమ్మ ఎంగిలిపూల బతుకమ్మ తులసి దళాలు వక్కలను తో పాటు నువ్వులు బియ్యం పిండి నూకలు కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు. బతుకమ్మ ఆట పూర్తి అయ్యాక తర్వాత ఈ ప్రసాదాన్ని ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకోవడంతో మొదటిరోజు బతుకమ్మ పూర్తవుతుందని తెలిపారు.

# తిరుమలగిరి లో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు



**సూర్యాపేట జిల్లా , తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి ):** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం నాడు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యే సమయానికి జోరు వర్షం కురిసినప్పటికీ మహిళలు ఎంతో ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పాడుతూ పసందైన నృత్యాలు చేసుకుంటూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు ఆదివారం ఉదయం నుండి మహిళలు తీ రొక్క పువ్వుతో సాయంకాల సమయానికి ఆయా గ్రామాల చెరువుల వద్దకు వెళ్లి బతుకమ్మలను పాట పాడుతూ నృత్యాలు చేసుకుంటూ డీజే పాటలతో పసందైన పాటతో ఘనంగా నిర్వహించారు బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యే సమయానికి వరుణదేవుడు జోరు వాన కురిపించడంతో వర్షంలో తడుచుకుంటూ కూడా సంబరాలు జరుపుకున్నారు మున్సిపల్ కేంద్రంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్. అలాగే కందుకూరి లక్ష్మయ్య మార్కెట్ యార్డ్ ప్రాంతంలో ఆర్యవైశ్య సంఘంతో పాటు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు అలాగే పాతబస్తీ సద్దుల చెరువు వద్ద మహిళలు బతుకమ్మలు ఆడారు అలాగే కొమ్మినేని సతీష్ వీధిలోబత్తుల శ్రీధర్ దుంపల కృష్ణారెడ్డి ఏరియాలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు మున్సిపల్ పరిధిలోని పద్మశాలి కాలనీ మాలిపురం అనంతారం నందాపురం మండలంలోని తొండ వెలిశాల తాటిపాముల జలాల్పురం గుండెపురి గ్రామాలలో వేడుక నిర్వహించారు, ఈ సందర్భంగా బతుకమ్మ సంబరాలు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా మున్సిపల్ అధికారులతో పాటు తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లతో పాటు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎంగిలి పూల బతుకమ్మ ఆడుతున్న మహిళలు



**ఘట్కేసర్, సెప్టెంబర్ 21 (నమస్తే హైదరాబాద్) :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొండాపూర్ లో వెంకటేశ్వర కాలనీ 8వ వార్డులో మహిళలు ఎంగిలి పువ్వు బతుకమ్మ ఆడిన మహిళలు

వెంకటేశ్వర కాలనీలో మహిళలు బతుకమ్మ ఆడడానికి డీజే మరియు గ్రౌండ్ ఆర్గనైజ్ చేసిన కే నాగరాజు, ఈ ఉపేంద్రరాణి

ఈ కార్యక్రమంలో కే పద్మావతి, కే భార్గవి సుమలత, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఊరు రా ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

**బతుకమ్మ అంటే బతుకునిచ్చే అమ్మ**

**మొదటి రోజే మండల వ్యాప్తంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు**






దేవరుప్పుల నమస్తే హైదరాబాద్ దేవరుప్పుల మండల వ్యాప్తంగా తెలంగాణ సాంస్కృతిని తలపించేలా మధురమైన పూల పండుగ. మన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పే బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం నుండి తొమ్మిది రోజులపాటు సాగే ఈ ఉత్సవాల్లో తొలి రోజా ఎంగిలిపూల బతుకమ్మ గ్రామ గ్రామాన ఘనంగా సంబరాలు నిండిపోయాయి. మహిళలు. చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలంతా ఒకే చోట చేరుకొని ఎంత ఉత్సాహంగా జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదు. ఇది తెలంగాణ మహిళ ఆత్మగౌరవం. ఆడబిడ్డలు రకరకాల పూలతో శ్రీ చక్ర ఆకారంలో బతుకమ్మను పేరుస్తారు. ఇది వారి కళాత్మక తకు నిదర్శనం. తంగడు గునుగు గుమ్మడి బంతి వంటి పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మ లక్ష్మీదేవి పార్వతిగా రూపంలో భావించబడుతుంది. బతుకమ్మ పండుగలో పాటలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. బతుకమ్మ ఆడబిడ్డల ఎంగిలిపూల బతుకమ్మ.



**(నమస్తే హైదరాబాద్):** కామినేని స్ఫూర్తి తోనే 2020 లో బి.జే.పి.పార్టీ జెడ్.పీ.టీ.సీ. ఎన్నికల్లో పోటీచేసిందన్న కోటప్రోలు కృష్ణ ముదినేపల్లి మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా గత ప్రభుత్వ పాలనలో కుట్ర,కుతంత్రాలుతొ రాజకీయ వ్యవస్థను కుల, రాజకీయాలతో ప్రజలను,భయభ్రాంతులకు గురి చేసిన వైనం లోకూడా ముదినేపల్లి మండలం లో బి.జే.పి.పార్టీ కి అప్పటి మాజీ ఏం.ఎల్.ఏ.,ప్రస్తుత ఏం.ఎల్.ఏ.డాక్టర్ కామినేని శ్రీనివాస్ కి నాతండ్రి పూర్ణచంద్రరావు మంచి మిత్రులగుటచేత ముదినేపల్లి లో నాతండ్రి కామినేని శ్రీనివాస్ తో కలసి కామినేని సూచనలతో ముదినేపల్లిలోనూ, మండలం లోనూ బి.జే.పి.పార్టీని బలమైన బి.జే.పీ.పార్టీ గా నిలబెట్టారని ఏం.ఎల్.ఏ.కామినేని శ్రీనివాస్ మద్దతుతొనే నాతండ్రి మరణానంతరం నాకు అండగా ఉండడం చేత నిగర్వి,విద్యావంతుడు,ప్రజా పక్షపాతీ, పార్టీ రథసారది కామినేని సూచనలతో బి.జే.పీ. పార్టీ రాష్ట్ర యువమోర్చా కార్యదర్శి గా రాజకీయ ప్రస్థానము ప్రారంభించి,రెండు పర్యాయాలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బి.జే.పీ. పార్టీకి తన వంతు సేవ చెయ్యాలని,ఏం.ఎల్.ఏ. కామినేని అడుగు జాడలలో ముందుకు నడుస్తూ,ప్రజాప్రయోజనాల దృష్ట్యా రోడ్లు,త్రాగు మంచినీరు,పరిసరాల పారిశుధ్యం నిర్మూలన కోసం రాస్తా రోకోలు,ధర్నాలు ప్రజల మద్దత్తుతో కామినేని సూచనలతో నిర్వహించిన ఘనత ముదినేపల్లి మండల బి.జే.పి. పార్టీ కుటుంబానికే సాధ్యమైనదని, 2020 సంవత్సరంలో గత ప్రభుత్వం ఎలక్షన్లలో ఎవ్వరిని పోటీ చేయకుండా అడ్డు తగులుతూన్న విషయం పై కామినేని శ్రీనివాస్ కి వివరించగా మాలో మనోధైర్యం నింపిన కామినేని సూచనలతో బి.జే.పి.పార్టీ తరపున జిల్లాపరిషత్ ఎన్నికలలో బి.జే.పీ. పార్టీ తరపున సత్యవోలు నాగలక్ష్మిని ముదినేపల్లి మండలం లో పోటీ చేయించామని, గత వై.ఎస్.అర్.పార్టీ కి గట్టి పోటీనిచ్చామని, ముదినేపల్లి మండలం లో బి.జే.పి.పార్టీ నాయకునిగా గుర్తింపును ఇప్పించారని, ముదినేపల్లి మండలంలో మాకు వెన్నంటి ఉంటూ తగు,సూచనలు,సలహాలు ఇస్తూ బి.జే.పి.పార్టీని బలమైన నాయకత్వంతొ ముందుకు నడిపిస్తున్నారని కోటప్రోలు కృష్ణ అన్నారు

# మారూటే సపరేట్అంటన్న ఆర్టీసీ సిబ్బంది




**(నమస్తే హైదరాబాద్):**,చేయి ఎత్తితే బస్సు ఆగుతుంది, కోరుకున్న చోట ప్రయాణికులు బస్సు దిగొచ్చు. ప్రయాణికులే రవాణా సంస్థకు నిధి అని నినాదాలు కాగితాలు, మాటలకు పరిమితం అనే పలువురు పేర్కొన్నారు. ఒంగోలు డిపో పామూరు నుంచి కందుకూరు హైర్ బస్ ఏపీ 27 టీ వై 4849 అత్తంతివారి పాలెం లో బస్సులో ప్రయాణం చేశారు. కందుకూరులో మాలకొండయ్య హాస్పిటల్ వద్ద బస్సు దిగాలని నిలుపుమని సిబ్బంది చెప్పిన నిలుపు పోకవడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు.. బస్సు నిలపకుండా నేరుగా గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర బస్సు ఆపారు. సిబ్బంది నీ ఇదేమిటి అని ప్రశ్నిస్తే బస్సు ఆపేది లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం ఏమిటిని ప్రశ్నించారు. గతంలో సిబ్బంది ఫలుమార్లు ప్రయాణికులతో గొడవ పడిన సందర్భాలు ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆర్టీసీ ఆర్ ఏం లక్ష్మీనారాయణ తో సమస్యను ప్రస్తావించగా సిబ్బంది గురించి విచారణ చేస్తామన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నత అధికారులు స్పందించి సిబ్బంది ప్రయాణికులు పట్ల దురుసుగా ప్రవర్తించకుండా ఉండే విధముగా చూడాలని . ప్రయాణికులు కోరుతున్నారు.

# అభయాంజనేయ సేవా సమితి ఆధ్వర్యంలో సమావేశం.



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** అభయంజనేయ సేవా సమితి మేడిపల్లి వారి ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో పాలకుర్తి శేషగిరిరావు హాజరైనారు. ఈ సమావేశం లో సర్వే నంబర్ 199 లో కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్ కి అనుగుణంగా స్థలం కేటాయిపు కీ తీవ్ర ప్రయత్నం చేయాలని , సభ్యుల పెంపుకు సరైన ప్రణాళిక అమలు కోసంచర్చ, వచ్చే కార్తీక మాసంలో సామూహిక వ్రతాలు,వనభోజనాల కొరకు చర్చించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్రం లో ఏర్పాటు చేయడం కోసం చర్చించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులను వివరించిన అధికారులు







**ఘట్కేసర్ సెప్టెంబర్ 21 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోనీ కొండాపూర్ లో విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కాలేజీలో మహిళల కోసం ప్రత్యేకంగా ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మహిళా భద్రత హక్కులు, సహాయ సేవలపై వారికి సమగ్ర అవగాహన కల్పించడం లక్ష్యంగా సాగింది. ఈ సందర్భంగా అధికారులు మహిళలు గృహింస, షీ టీమ్స్ పాత్ర, సైబర్ నేరాల పెరుగుదల వంటి అంశాలపై వివరించారు. కుటుంబంలో జరిగే హింసకు గురైనప్పుడు సైలెంట్ గా బాధపడకుండా వెంటనే పోలీసుల సాయం పొందాలని సూచించారు. ఆధునిక కాలంలో ఇంటర్నెట్ మొబైల్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సాధారణ ఉపన్యాసాలు మాత్రమే కాకుండా నల్గొండ జాగృతి పోలీస్ కళాబృందం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాటల ద్వారా మహిళలకు భద్రతపై శక్తివంతమైన సందేశాలు అందించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న మహిళలు బాగా ఆకట్టుకున్నాయి, అవసరమైన సమయంలో వెంటనే సహాయం అందించడానికి హెల్ప్ లైన్ నెంబర్లు పరిచయం చేశారు, ఈ నెంబర్ల ద్వారా పోలీస్ శాఖ షీ టీమ్స్ మరియు ఇతర విభాగాలకు సులభంగా సంప్రదించవచ్చుని వివరించారు. కౌన్సిలర్ స్వర్ణలత, పరమేశ్వరి మాట్లాడుతూ ఘట్కేసర్ సీఐ బాలస్వామి కి, విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేందర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ పోలీస్ స్టాఫ్, జాగృతి కళ బృంద నల్గొండ, సీ డీ ఈ డబ్ల్యూ స్టాఫ్, విజ్ఞాన్ కాలేజ్ విద్యార్థులు 250 మంది పాల్గొన్నారు.

# తూర్పు నాయుడు పాలెంలో పలు అభివృద్ధికార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు



**(నమస్తే హైదరాబాద్):** టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం గ్రామంలో మాజీ మంత్రికీ.శే. దామచర్ల ఆంజనేయులు మాజీ ముఖ్యమంత్రి, కీ.శే. నందమూరి తారకరామారావు విగ్రహాలకు పుష్పమాలంకరణ ,పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హెూం మంత్రి వంగలపూడి అనిత , సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిడోల బాల వీరాంజనేయ స్వామి , విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ , చీరాల శాసనసభ్యులు ఎం. ఎం కొండయ్య , పర్చూరు శాసనసభ్యులుఏలూరి సాంబశివరావు , కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తముల అశోక్ రెడ్డి , ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య , ఏపీ టూరిజం బోర్డ్ చైర్మన్ నూకసాని బాలాజీ , ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , దర్శి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ , ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత , టంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్ తదీ తర నాయకులు పాల్గొన్నారు.

# ఎంగిలిపూల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ మంత్రి మల్లారెడ్డి






**మేడిపల్లి, సెప్టెంబర్ 21 (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ పలు డివిజన్ లలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాల్లో మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. మహిళలతో ఆటపాట ఆడి సంతోషం వ్యక్తపరిచారు. బతుకమ్మ పండుగ అందరి బతుకుల్లో చిరునవ్వులు నింపాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పిర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకటరెడ్డి మరియు మాజీ కార్పొరేటర్లు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బాల పార్లమెంటు పిల్లలచే ప్రమాణ స్వీకారం




ఈరోజు కోసూరు గ్రామంలో ఎస్టి కాలనీలో ప్రగతి బాల పార్లమెంటు పిల్లలచే ప్రమాణ స్వీకారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత గ్రామ సర్పంచ్ చందమామ వహించార ముఖ్యఅతిగా మండల ఎంపీపీ కోటయ్య గారు విచ్చేసినారు . అదేవిధంగా గ్రామ సర్పంచ్ చందమామ గారు చేతుల మీదుగ బాలలపార్లమెంటు పిల్లలకి ఐడి కార్డులు ప్రధాన చేయడం జరిగింది. అదేవిధంగా విశిష్టఅతిథులుగా వైద్య విస్తరాధికారి శిఖ సాంశాన్ గారు మండల సర్వేయర్ శ్రీధర్ అంగన్వాడి టీచర్ రాణి గుడ్ షెఫర్డ్ సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో సిస్టర్ స్మిత మహిళా పోలీస్ పాల్గొన్నారు ప్రగతి పార్లమెంటులో 14 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు ప్రధానమంత్రిగా ఆవుల బోయాస్, స్పీకర్గా ఆవల ఎస్తేరు, విద్యాశాఖ మంత్రిగా శృతి, ఆర్థిక శాఖ మంత్రిగా రేణుక, సోషల్ సర్వీస్ మినిస్టర్గా జంపయ్య, క్రీడా శాఖ మంత్రిగా అశోక్, హెల్త్ మినిస్టర్ గా శ్రావనీ , బాలల సంరక్షణ అధికారి జోసెఫ్, పర్యావరణ శాఖ మంత్రి ,మాధవి, సాంస్కృతిక శాఖ ఇమ్మానియేల్, విదేశాంగ శాఖ మంత్రి జాన్ వెస్లీ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది సిబ్బంది లక్ష్మణ్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి: ఏపీఐజేప అధ్యక్షులు యం.రాజా డిమాండ్ చేశారు




1.రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డుల జారీ. 2.రిస్క్ ఇన్సూరెన్స్ పునరుద్ధరణ చేసి, జర్నలిస్టుల భద్రత కల్పించడం. 3.జర్నలిస్టుల పిల్లల విద్యా ఫీజుల్లో రాయితీలు. 4.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు.
5.చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రకటనలు, ఎంప్యానెల్మెంట్ %ఌ% రేట్ కార్డులు.
6.జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు.

చేయాలని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా డిమాండ్ చేశారు

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తేనే జర్నలిస్టుల కష్టాలు తగ్గుతాయి. లేకపోతే, ఈ వృత్తి మరింత సంక్షోభంలో పడిపోతుందని ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు యం.రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో తీవ్ర అభద్రతా వలయంలో చిక్కుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో పనిచేస్తున్న విలేకరుల పరిస్థితి దయనీయంగా మారింది. కుటుంబ పోషణ భారంగా మారి, ఈ వృత్తిని కొనసాగించడం కష్టసాధ్యంగా మారింది.

ప్రభుత్వం జర్నలిస్టులకు ఇస్తామని హామీ ఇచ్చిన అక్రిడిటేషన్ కార్డులు, రిస్క్ ఇన్సూరెన్స్, ఇళ్ల స్థలాలు, ఇంకా అమలు కాలేదు. నేటికీ అనేక మంది జర్నలిస్టులు అధికారిక గుర్తింపు లేకుండా విధులు నిర్వహించాల్సి వస్తోంది.

కొత్త అక్రిడిటేషన్ కార్డులు చాలా కాలంగా జారీ చేయలేదు. జర్నలిస్టుల రిస్క్ ఇన్సూరెన్స్ నిలిచిపోయింది.

ఇళ్ల స్థలాలపై ఇప్పటివరకు ఎటువంటి నిర్ణయం లేదు.

పిల్లల చదువుల విషయంలో స్కూల్/కాలేజీ ఫీజు రాయితీలు కూడా అమలు కాలేదు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాల్సిన పాత్రికేయ సంఘాలు స్వప్రయోజనాల కోసం పోటీ పడుతూ, ప్రభుత్వ ఒత్తిడికి లోనవుతూ మౌనం పాటిస్తున్నాయి. ఈ కారణంగా జర్నలిస్టుల సమస్యలు క్రమంగా పెరిగినా పరిష్కారం మాత్రం కనబడటం లేదు. జర్నలిస్టు సంఘాలు అందరూ ఐకమత్యంతో పోరాడితేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయి..

ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్టు అసోసియేషన్ ( ఏపీఐజేఏ )

అన్ని సంఘాలు ఐకమత్యంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కులు, రక్షణ కోసం పోరాడాలని ఎప్పటినుంచో పిలుపు ఇస్తూనే ఉంది..

రాష్ట్రంలో పనిచేసే చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు లేకుండా కార్పొరేట్ మీడియాకే కోట్ల రూపాయల ప్రకటనలు కేటాయించడం పట్ల విపరీతమైన విమర్శలు వినిపిస్తున్నాయి.చిన్న పత్రికలకు ఇప్పటివరకు కనీస ఎంప్యానెల్మెంట్/రేట్ కార్డులు కూడా ఇవ్వకపోవడం విచారకరం. ప్రాంతీయ జర్నలిస్టుల కంటే రాజధాని లేదా పెద్ద మీడియా సంస్థలకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం వివక్షతను బయటపెడుతోంది,తెలుగునాట అన్ని ప్రధాన ఉద్యమాల్లో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారు. ప్రత్యేక హెూదా ఉద్యమం, అమరావతి రైతు ఉద్యమం వంటి సందర్భాల్లో అనేక జర్నలిస్టులు లాఠీ దెబ్బలు తిన్నా, మానవ హక్కుల ఉల్లంఘనలకు వ్యతిరేకంగా నిలిచారు. అయితే, వారిని గౌరవించడం బదులు, నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరం.

ఆంధ్రప్రదేశ్లో దాదాపు 85% జర్నలిస్టులు పేదరికంలోనే జీవిస్తున్నారు.

తక్కువ జీతాలతో కుటుంబ పోషణ కష్టమవుతోంది.పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సదుపాయాలు కల్పించడం భారంగా మారింది. రిస్క్ ఇన్సూరెన్స్ లేకపోవడంతో ప్రమాదాలు, అనారోగ్యం వచ్చినా పెద్ద కష్టాలు ఎదురవుతున్నాయి.జర్నలిస్టులు ప్రతిరోజూ ప్రజల సమస్యలతో పాటు తమపై వచ్చే ముప్పులను కూడా ఎదుర్కొంటున్నారు. జర్నలిస్టులపై దాడులు, తప్పుడు కేసులు నమోదు చేసే పరిస్థితులు పెరుగుతున్నా, ప్రభుత్వం సీరియస్గా తీసుకున్న దాఖలాలు లేవు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక కఠిన చట్టం అమలు చేయాలని జర్నలిస్టుల డిమాండ్.ప్రజా సమస్యలపై ప్రతిరోజూ రాసే జర్నలిస్టులు, తమ సమస్యలపై మాత్రం ఎప్పుడూ వార్తలు రాయలేకపోతున్నారు. “ప్రజల సమస్యలకి మా కలమే శబ్దమైతే, మా సమస్యలకి మాత్రం శబ్దం లేనట్టే ఉంది” అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బిగ్ అలర్ట్.. రాబోయే 3 గంటల్లో భారీ వర్షాలు.. ఎక్కడెక్కడంటే?

తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ మరో హెచ్చరిక జారీ చేసింది. రానున్న మూడు గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. హైదరాబాద్ సహా ఆయా జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# తిరుపతిలో రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ కు ఎఫ్ ఆర్ టీ ఐ అవగాహన సదస్సు

## విద్యుత్ ఉద్యోగుల పర్మినెంట్ కు నాయకుల భరోసా





**నమస్తే హైదరాబాద్ :** తిరుపతిలో రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ కు ఎఫ్ ఆర్ టీ ఐ అవగాహన సదస్సు

విద్యుత్ ఉద్యోగుల పర్మినెంట్ కు నాయకుల భరోసా

తిరుపతి లోని యూత్ హాస్టల్ లో నిర్వహించిన,రాష్ట్రంలోని వివిధ జిల్లాల కాంట్రాక్ట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ సదస్సులో ఎఫ్ ఆర్ టి ఐ సంస్థ నేషనల్ ప్రెసిడెంట్ ప్రత్తిపాటి.చంద్ర మోహన్ సూచనల మేరకు,ఫోరం ఫర్ ఆర్టీఐ సంస్థ నేషనల్ జాయింట్ సెక్రటరీ కుప్పాల.అజయ్ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఫోరం ఫర్ ఆర్టీఐ ఆంధ్రా స్టేట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రెసిడెంట్ గా మంద్య%శీ%.సుధాకర్ యాదవ్ నియామకాన్ని సభికుల అందరి మధ్య ప్రకటించటం జరిగింది. ఈ సమావేశంలో వివిధ జిల్లాల కాంట్రాక్ట్ బేస్డ్ ఎంప్లాయీస్ ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకులు మరియు నూతన ఎంప్లాయీస్ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ ఎన్ని గవర్నమెంట్ లు మారుతున్న గత మూడు దశాబ్దాలుగా,రెగ్యులర్ ఎంప్లాయీస్ మాదిరిగా సమాన పనికి సమాన వేతనాలు వారికి ఇవ్వటం లేదని, కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ కు కూడా తగు రీతిన జీత బత్యాలలో న్యాయం జరిపించుకోటం కోసం ఆ కన్సర్న్ డిపార్ట్మెంట్ పలు అధికారులు, వారి కార్యాలయాల చుట్టూ తిరిగి , తిరిగి వందల సంఖ్యలో అర్జీలు, వివిధ ప్రాంతాలలో సమ్మె లు , నిరాహార దీక్షలు చేసినా కూడా, తగిన జీతా భత్యాలు పొందలేక అలసిపోయామని, ఆవేదన వెలిబుచ్చారు.ప్రజల అందరి ఇళ్లలో,కరెంట్తో మేము వెలుగులు నింపుతూ ఉంటే, విద్యుత్ కాంట్రాక్ట్ జాబ్ లు చేస్తున్న ఉద్యోగాలుకు మాత్రం జీత భత్యాలు సరిగా ఇవ్వక,ప్రతి నిత్యం వారి బిడ్డలకు,కుటుంబ సభ్యులకు ప్రాణ భయం,ఆదమరిస్తే కరెంట్ షాక్ ల వల్ల వారి ప్రాణాలకు సంకటంగా మారుతూఉంటే, ఇకనైనా కాంట్రాక్ట్ విద్యుత్ ఎంప్లాయీస్ ను గుర్తిస్తారనే ఆశతో,చాలీ చాలని జీతాలతో ఈ విద్యుత్ శాఖలో ఉద్యోగాలు చేస్తున్నామని,వారి బాధను, ఫోరం ఫర్ ఆర్టీఐ సంస్థ గవర్నమెంట్ దృష్టికి తీసుకెళ్లాలని కోరుకున్నారు.ఈ గవర్నమెంట్ ఐనా వారి హక్కులను పరిరక్షించాలని కోరారు. ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ సదస్సులో కేంద్ర కమిటీ అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో,ఎఫ్ ఆర్ టి ఐ ,రాష్ట్ర, జిల్లా నేతలు,వక్తలు ఆర్ టి ఐ యాక్ట్, లోకాయుక్త ,హ్యూమన్ రైట్స్ మీద అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించి, అందరికీ విశదం గా తెలియ చేశారు అలాగే వారి వారి జిల్లా,మండల కేంద్రాల్లోని ఎంప్లాయీస్ కు,సామాన్య ప్రజలకు కూడా ఈ చట్టాల మీద అవగాహన కల్పించమని, ఎడ్యుకేట్ చేయమని అన్ని జిల్లాలో కూడా ఆక్టివ్ ఎంప్లాయీస్ ,ఎఫ్ ఆర్ టి ఐ మెంబర్షిప్ లు చేయాలని తెలిపారు.అలాగే ఎఫ్ ఆర్ టీ ఐ సంస్థ నాయకత్వాలు ఆంధ్రా రాష్ట్ర పెద్దల ల దృష్టికి మీ సమస్యలను డైరెక్ట్ గా, మరియు రాత పూర్వకం గా కూడా తీసుకెళ్లి,ఈ గవర్నమెంట్లో,ఐనా ఎంప్లాయీస్ అందరికీ తగు న్యాయం జరిగేలా అందరూ ప్రయత్నిస్తాము అన్నారు.ఈ సదస్సులో ఎఫ్ ఆర్ టి ఐ నూతన ఎంప్లాయీస్ అధ్యక్షులు సుధాకర్ ను, ఫోరం ఫర్ ఆర్ టి ఐ నాయకత్వాలు,అన్ని జిల్లాల విద్యుత్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియ చేశారు.ఈ సదస్సులో ఎఫ్ ఆర్ టి ఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.రేవతి, జిల్లా అధికార ప్రతినిధి కరాటే చంద్ర శేఖర్ రాయల్, తిరుపతి జిల్లా ఎంప్లాయ్ అధ్యక్షులు గుణ శేఖర్, చంద్రగిరి నియోజక వర్గ ఎంప్లాయీస్ సెక్రటరీ వెంకట రత్నం,జిల్లా ప్రెసిడెంట్ ప్రశాంత్, జిల్లా మహిళా ప్రెసిడెంట్ సూర్య కుమారి,ఎంప్లాయ్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్, ఎంప్లాయీస్ సెక్రెటరీలు రాజు, లోక నాదం, టౌన్ లీగల్ వింగ్ కన్వీనర్ మహా లక్ష్మీ,టౌన్ మహిళా ప్రెసిడెంట్ సుజాత, టౌన్ సెక్రటరీ రాణి, వివిధ జిల్లాల విద్యుత్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్ :** నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి మరియు ఐ వై ఎస్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక పేదింటి దివ్యాంగుడికి జీవనాధారం కోసం చిరు వ్యాపారం కోసం కట్టుబడి వారి పాలెం గ్రామం దర్శి మండలం వారికి ఆర్థిక సాయం చేయడం జరిగింది మాకు సహకరించిన ప్రవాస భారతీయుడు మన్సూర్ మొహిద్దిన్ ,కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఐ వై ఎస్ రక్షక్ ఫౌండేషన్ సభ్యులు ఖాసిం వలి షేక్ కొడవటి రవితేజ బహునాదం శివ దుర్గ ప్రశాంత్ షేక్ సైదులు డేవిడ్ మరియు నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ముల్లా మదార్ వలి , చంద్ర , మరియు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.....







**నమస్తే హైదరాబాద్ :** ప్రస్తుతం జ్వరాలు ఎక్కువగా ఉన్న పరిస్థితులలో స్వాస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నల్ల కాలువలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఉచిత శిబిరానికి తురిమెళ్ళ నుండి స్పెషలిస్ట్ డాక్టర్లు డాక్టర్ సతీష్ బాబు, డాక్టర్ రమేష్ , డాక్టర్ పర్వీన్ , పాల్గొని క్యాన్సర్ పరీక్షలు చేసి రోగులకు గ్రామస్తులకు ఉచిత మందులు ఇచ్చారు మరియు ఇతర ఆరోగ్య సలహాలు ఇచ్చి మహిళలకు, పిల్లలకు ఆరోగ్యవంతమైన పలు రకాల సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఇలాంటి కార్యక్రమాలు అప్పుడప్పుడు పెడితే బాగుంటుందని ఉచిత వైద్య శిబిరం నల్ల కాలవలోని గ్రామస్తులకు ఎంతగానో ఉపయోగపడిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకట్ , పంచాయతీ సెక్రెటరీ, ప్రజాప్రతినిధులు మరియు నల్లకాలువ వైద్యసిబ్బంది,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



# శరన్నవ రాత్రులకు ఎమ్మెల్యే కావ్య కు ఆహ్వానం

**నమస్తే హైదరాబాద్ :**పట్టణంలోని విష్ణాలయంలో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవార్ల శరన్నవరాత్రోత్సవాలకు విచ్చేయవలసినదిగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ని ఆదివారం ఆలయ ఈవో, పూజారి, సిబ్బంది ఆహ్వానించారు. ఆయన విచ్చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ఆహ్వానం

**నమస్తే హైదరాబాద్ :**పట్టణం లో పాత శివాలయంలో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే శ్రీ దుర్గాభ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వామి కన్యా మాస నవరాత్రోత్సవాలకు విచ్చేయవలసినదిగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ని ఆదివారం ఆలయ ఈవో, పూజారి, సిబ్బంది ఆహ్వానించారు. ఆయన విచ్చేస్తానని వారికి హామీ ఇచ్చారు.



# కార్మికుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటా.. ఎమ్మెల్యే కావ్య



**నమస్తే హైదరాబాద్ :**ఏపిఎస్ ఆర్టీసి కావలి డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షునిగా ఎన్నికైన దేవరకొండ శ్రీను ఆదివారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ని యూనియన్ నాయకులతో కలిసి ఆయన నివాసంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కార్మికుల, సిబ్బంది సమస్యల పరిష్కారానికి యూనియన్ నాయకులు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని ఆయన తెలిపారు.

# కోట్లాది రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేత . ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :**,వచ్చే ఏడాది జూన్లో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి గావించబడి ఉమ్మడి ప్రకాశం జిల్లాకు జలసిరులు అందనున్నాయనీఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.నియోజకవర్గంలో ఇప్పటివరకు 667. మంది లబ్ధిదారులకు ?.5.40 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ఆయన నియోజకవర్గ ప్రజల తరపునధన్యవాదాలను తెలియజేశారు.ఆదివారం ఉదయం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేద ప్రజల ఉద్దరనే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. కేవలం 14. మాసాల్లోనే నియోజకవర్గానికి ఇతోధికంగా 667. మందికి ?.5.40 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇవ్వడం ముదావహం అన్నారు.75. సంవత్సరాల వయసులో 24. గంటలు ప్రజా సంక్షేమం కోసం నిరంతరాయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ఆ దేవదేవుడు దీర్ఘాయుష్షును ప్రసాదించాలనిఆకాంక్షించారు. కందుకూరు నియోజకవర్గ ప్రజలకు, తాను ఒక సోదరుని మాదిరిగా నిరంతరాయం తమ కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం జరుగుతుందనికృతజ్ఞతాపూర్వకంగా తెలిపారు.వచ్చే ఏడాది జూన్ నాటికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు జలసిరులు అందించడమే తన ప్రధాన ప్రాధాన్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పని చేస్తున్నారన్నారు.

దేశంలో ఏ రాష్ట్రంలో లిఅమలు కానీ సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్లో అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని తెలియజేశారు.41. మందికి ?.23.70 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనిగర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో గాడి తప్పుతున్న పాలన

జిల్లాలోని మున్సిపాలిటీల్లో వార్డు ఆఫీసర్ల పాలన గాడి తప్పుతోంది. అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి సమన్వయకర్తలుగా వ్యవహరించాల్సిన వార్డు ఆఫీసర్లు తమ బాధ్యతలను విస్మరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దిశానిర్దేశం చేయాల్సిన ఉన్నతాధికారులు ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో వార్డు ఆఫీసర్లు కేవలం పన్నుల వసూళ్లు, సంక్షేమ పథకాలకే పరిమితమయ్యారు. వార్డు ఆఫీసర్ పాలన లక్ష్యం మేరకు జరగడం లేదన్న విమర్శలున్నాయి. జిల్లా వ్యాప్తంగా అయిదు మున్సిపాలిటీల్లో 134 వార్డులుండగా అదేసంఖ్యలో వార్డు ఆఫీసర్లు పనిచేస్తున్నారు. జగిత్యాల లో 48 మంది, కోరుట్లలో 33 మంది, మెట్పల్లిలో 26 మంది, ధర్మపురిలో 15 మంది, రాయికల్లో 12 మంది వార్డు ఆఫీసర్లు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

– ఒక్కో వార్డుకు ఒక్కో ఆఫీసరు.. వార్డు పరిపాలన బలోపేతం చేసేందుకు ప్రభుత్వం రెండేళ్ల క్రితం సిబ్బందిని నియమించింది. రెవెన్యూ శాఖకు చెందిన వీఆర్ఏలను పురపాలక శాఖలో విలీనం చేసింది. వీరితో పాటు బల్దియాలోని 134 మంది పర్మనెంట్ ఉద్యోగులు, బిల్ కలెక్టర్లు, వివిధ విభాగాలకు చెందిన వారిని గుర్తించారు. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీల్లో ప్రతీవార్డుకు వార్డు ఆఫీసర్లను నియమించింది. వీరందరూ వారికి కేటాయించిన వార్డుల్లో వివిధ బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. కొరవడిన పర్యవేక్షణ... వార్డు ఆఫీసర్లపై బల్దియా ఉన్నతాధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 15రోజులు నెలవారీగా మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ ప్రత్యేకాధికారి సమీక్షించి సమస్యలపై పరిష్కార మార్గాలు సూచించాలి. కానీ అవేమి అమలు కాకపోవడంతో వార్డు ఆఫీసర్లు ఇష్టారాజ్యంగా విధులు నిర్వర్తిస్తున్నారని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వార్డు ఆఫీసర్ల పాలనను గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. – ఏం చేయాలి... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేకాధికారులు, కమిషనర్లు, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధుల దృష్టికి రాని అనేక సమస్యలు క్షేత్రస్థాయిలో ఉత్పన్నమవుతుంటాయి. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషిచేయాలి. పౌర సేవల పట్టిక అమలు కోసం పనిచేయాల్సి ఉంటుంది. అధికారుల దృష్టికి వచ్చే ఫిర్యాదులే కాకుండా సామాజిక మధ్యమాలు, కంట్రోల్ రూం, టోల్ఫ్రీ నంబర్ ఫిర్యాదులపై స్పందించాలి. ఆస్తి, నీటి, గ్యారేజ్ చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ పన్నులు వసూలు చేయాలి. మరణ ధ్రువపత్రాల జారీకి విచారణ చేయాలి. రోడ్లపై గుంతలు, నీటినిల్వలు, మట్టి కుప్పలు, మూతలేని మ్యాన్హోళ్లు, ఫుట్పాత్, కబ్జాలు, వెలగని వీధి లైట్లు, ఇంటింట చెత్త సేకరణ తీరు, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ, నాలాలు, డ్రెయినేజీల్లో వ్యర్థాలు పేరుకుపోవడం, దోమల సమస్య, జంతు పక్షుల కళేబరాలు, దివ్యాంగులు, వృద్ధులకు గుర్తింపు కార్డులు తదితర సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలి. అనధికారి భవన నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల కబ్జాలు, అక్రమంగా వెలిసిన ఫ్లెక్సీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై విచారణ, పురోగతిపై దృష్టిసారించాలి. ఆయా విభాగాలకు చెందిన ఏఈలు, ఆర్ఐలు, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, హెల్త్ ఇన్స్పెక్టర్లు, డివిజన్ల సిబ్బంది, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేయాలి. – ఏం చేస్తున్నారు.. వార్డు ఆఫీసర్లు ఆస్తి, నీటి చార్జీలను అరకొరగా వసూలు చేస్తున్నారు. దీనికి కూడా బిల్ కలెక్టర్ల సహకారం తీసుకుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే, పురోగతి, గృహలక్ష్మి, పెన్షన్ల కోసం లబ్ధిదారుల విచారణ చేసి చేతులు దులుపుకుంటున్నారు. వార్డు ఆఫీసర్ పాలనకు సంబంధించిన ఇతర పనులపై ఏ మాత్రం చొరవ తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. దీంతో ఆయా వార్డుల్లో సమస్యలు ఎక్కడికక్కడే పేరుకుపోతున్నాయి. ప్రభుత్వం నుంచి వేతనాలు పొందుతూ నామమాత్రంగా విధులు నిర్వర్తిస్తూ కాలక్షేపం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.


# సినిమా



## అప్పుడు చైల్డ్ ఆర్టిస్ట్.. ఆ తర్వాత చిరు చెల్లెలిగా నటించిన ఏకైక హీరోయిన్.

సాధారణంగా సినీరంగంలో ఎంతో మంది చైల్డ్ ఆర్టిస్టులుగా నటించి జనాలకు దగ్గరయ్యారు. ఒకప్పుడు స్టార్ హీరోల సినిమాల్లో బాలనటీనటులుగా నటించి ఆ తర్వాత ఆ స్టార్స్ తోనే స్క్రీన్ షేర్ చేసుకున్నారు. అలాగే మరికొందరు చైల్డ్ ఆర్టిస్టులు ఇప్పుడు హీరోహీరోయిన్లుగా దూసుకుపోతున్నారు. కానీ మీకు తెలుసా.. ? ఒకప్పుడు చిరంజీవి సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించి.. అతర్వాత చిరుకు చెల్లెలిగా కనిపించింది ఓ హీరోయిన్. పైన ఫోటోను చూశారు కదా.. ? ఆ సీన్ పసివాడి ప్రాణం సినిమాలోనిది. చిరు కెరీర్ లో వన్ ఆఫ్ ది హిట్ మూవీ పసివాడి ప్రాణం. ఈ సినిమాలోచైల్డ్ ఆర్టిస్టుగా నటించిన కుర్రాడు గుర్తున్నాడా.. ? అమాయకత్వంతో అప్పట్లో జనాలను ఆకట్టుకున్నాడు. కానీ అతడు అబ్బాయి కాదు.. అమ్మాయి.మెగాస్టార్ చిరంజీవి నటించిన పసివాడి ప్రాణం సినిమాలో కనిపించిన ఆ చైల్డ్ ఆర్టిస్ట్ మరెవరో కాదండి.. బుల్లితెర ఫేమస్ హీరోయన్ సుజిత. చైల్డ్ ఆర్టిస్టుగా ఎన్నో సినిమాల్లో నటించింది. ఆ తర్వాత సినిమాల్లో కీలకపాత్రలు పోషించింది. ముఖ్యంగా బుల్లితెరపై ఆమె సూపర్ హీరోయిన్. తెలుగు, తమిళం భాషలోల అనేక చిత్రాల్లో నటించింది. ఇప్పటికీ సీరియల్లో ప్రధాన పాత్రలు పోషిస్తూనే ఉంది. తెలుగులో సుందరకాండ, వదినమ్మ సీరియల్స్ ద్వారా ఫేమస్ అయ్యింది. ప్రస్తుతం ఆమె తమిళంలో పలు సీరియల్స్ చేస్తుంది. అలాగే షొలకు యాంకరింగ్ చేస్తుంది.ఇదిలా ఉంటే.. పసివాడి ప్రాణం సినిమాలో చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించిన సుజిత.. ఆ తర్వాత చిరుకు చెల్లిగా కనిపించింది. క్యారెక్టర్ ఆర్టిస్టుగా సెటిల్ అయిన సుజిత.. చిరంజీవి నటించిన జై చిరంజీవా చిత్రంలో చిరుకు చెల్లిగా కనిపించింది. అప్పట్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించి.. ఆ తర్వాత చెల్లిగా నటించింది సుజిత.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సుజిత.. తనకు పసివాడి ప్రాణం తర్వాత మరో ఐదారు చిత్రాల్లోనూ అబ్బాయి పాత్రలలో నటించే అవకాశాలు వచ్చాయని గుర్తుచేసుకుంది. పసివాడి ప్రాణం సినిమాలో యాక్టింగ్ తనకు అంతగా గుర్తు లేదని తెలిపింది.





## మన లివర్ నాశనం అవుతుందని తెలిపే సంకేతాలు ఇవే..

ఫ్యాటీ లివర్ అనేది క్రమంగా లివర్‌లో కొవ్వు పేరుకుపోవడం వల్ల వచ్చే వ్యాధి. ఇది తొలి దశలో ఎటువంటి లక్షణాలను ప్రదర్శించకపోవచ్చు, దీనివల్ల చాలా మంది దీనిని అస్సలు గుర్తించలేరు. కానీ, కాలక్రమేణా ఈ వ్యాధి తీవ్రత పెరిగితే అలసట, బరువు తగ్గడం, చిరాకు, జీర్ణక్రియ సమస్యలు, మూత్రం పసుపు రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. పరిస్థితి చేయి ధ్దాటితే.. జాండిస్, సిరోసిస్ వంటి తీవ్రమైన సమస్యలు కూడా సంభవించవచ్చు.

ఈ వ్యాధికి ప్రధాన కారణాలలో అనారోగ్యకరమైన ఆహారం ముఖ్యమైనది. అధిక ఫ్రక్టోస్ (ఫ్రూట్ జ్యూసులు, సోడాస్, బేకరీ ఉత్పత్తులు, మిఠాయిలు) వినియోగం లివర్‌లో కొవ్వు పేరుకుపోవడానికి కారణమవుతుంది. రిఫైన్డ్ ఆయిల్స్, ఫ్రైడ్ ఫుడ్స్, అధిక కేలరీల ఆహారం కూడా ఫ్యాటీ లివర్‌కు దారితీస్తాయి. అలాగే, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం, మద్యపానం, మనస్థాపకాలు కూడా ఈ వ్యాధికి కారణం కావచ్చు. తాజా అధ్యయనాలు.. గాలి కాలుష్యం కూడా ఫ్యాటీ లివర్‌కు కారణం కావచ్చని సూచిస్తున్నాయి. ఫ్యాటీ లివర్‌ను నివారించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం. సమతుల్య ఆహారం, రోజూ వ్యాయామం, నిద్ర సరిగ్గా పోవడం చాలా ముఖ్యం.

ఫ్రక్టోస్ వినియోగాన్ని తగ్గించడం, రిఫైన్డ్ ఆయిల్స్‌ను తగ్గించి ఆలివ్ ఆయిల్, రైస్ బ్రాండ్ ఆయిల్ వంటి ఆరోగ్యకరమైన నూనెలను ఉపయోగించడం మంచిది. ఫ్రైడ్ ఫుడ్స్‌ను తగ్గించడం, ఎక్కువగా తాజా పండ్లు, కూరగాయలు తినడం, సరిపోయే నీరు తాగడం, మద్యం సేవించకపోవడం చాలా అవసరం. కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఉంటే, మాస్క్ ధరించడం చాలా ముఖ్యం. ఫ్యాటీ లివర్ నిర్ధారణ అయినట్లయితే, డాక్టర్ సూచనలను పాటించడం, వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం.



## మీరు కాఫీ తాగినా పడుకుంటారా..? సైన్స్ చెప్పిన వింత నిజం తెలిస్తే అవాక్కే..

మనం చాలామందికి రోజు మొదలవ్వాలంటే ఒక కప్పు వేడి వేడి కాఫీ కావాలి. కానీ కాఫీ తాగిన తర్వాత కొందరికి చాలా యాక్టివ్‌గా అనిపిస్తుంది. ఇంకొందరికి మాత్రం నిద్ర రావడం.. లేదా గుండె దడ వస్తుంది. ఎందుకిలా జరుగుతుంది..? దీనికి కారణం మన శరీర తత్వం ఒక్కటే కాదు మన జన్యువులు కూడా అని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల డాక్టర్ విశాఖ అనే ఈ ఆసక్తికరమైన విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు.మీ శరీరం కాఫీని ఎలా అరిగించుకుంటుంది?

మన శరీరంలో %జూ1ూ%2 అనే ఒక జీన్ ఉంటుంది. ఈ జీన్ మనం తాగిన కాఫీలోని కెఫిన్‌ను ఎంత వేగంగా అరిగించుకుంటుందో నిర్ణయిస్తుంది. ఈ జన్యువు రెండు రకాలుగా పనిచేస్తుంది:

వేగంగా అరిగించుకునేవారు : ఈ రకం జీన్ ఉన్నవారు కాఫీని చాలా త్వరగా అరిగించుకుంటారు. మీరు కాఫీ తాగిన వెంటనే ఉత్సాహంగా అనిపిస్తుంది, కానీ ఆ ప్రభావం ఎక్కువసేపు ఉండదు. త్వరగా మళ్ళీ అలసిపోవచ్చు. దీనివల్ల ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉంటాయి.

నెమ్మదిగా అరిగించుకునేవారు: ఈ రకం జీన్ ఉన్నవారికి కెఫిన్ ప్రభావం ఎక్కువసేపు ఉంటుంది. కాఫీ తాగితే గంటల తరబడి చురుకుగా ఉంటారు. అయితే గుండె దడ, ఆందోళన, రాత్రి నిద్ర పట్టకపోవడం లాంటి ఇబ్బందులు రావచ్చు.

డాక్టర్ విశాఖ చెప్పినట్లు, “కొంతమంది ఎన్ని కప్పులు కాఫీ తాగినా వెంటనే నిద్రపోగలరు. మరికొందరికి ఒక కప్పు తాగినా నిద్ర రాదు. ఈ తేడా మన జీన్స్‌లో ఉంది.”

మీ కాఫీ అలవాటును ఎలా మెరుగుపరచుకోవాలి?

మీ శరీరం కాఫీకి ఎలా స్పందిస్తుందో తెలుసుకుని, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది.

తక్కువగా తాగండి: కాఫీ ఎక్కువగా తాగకుండా చూసుకోండి.

పడుకునే ముందు వద్దు: పడుకోవడానికి కనీసం 12 గంటల ముందు కాఫీ తాగడం మానేయండి.

నీరు ఎక్కువగా తాగండి: కాఫీ తాగిన తర్వాత ఎక్కువ నీళ్లు తాగడం మంచిది.

మీకు ఏ రకం జీన్ ఉందో తెలుసుకోవాలంటే జన్యు పరీక్ష కూడా చేయించుకోవచ్చు. మీ శరీరం కాఫీని ఎలా తీసుకుంటుందో అర్థం చేసుకోవడం వల్ల మీ ఆరోగ్యం, నిద్ర, మానసిక స్థితిని మెరుగుపరచుకోవచ్చు. కాబట్టి మరోసారి కాఫీ తాగే ముందు మీ శరీర తత్వాన్ని కూడా ఒకసారి గుర్తు చేసుకోండి..

## అభిషే'కింగ్'.. రెండోసారి పాక్ జట్టుకు తప్పని ఓటమి

ఆసియా కప్ 2025లో భారత జట్టు పాకిస్థాన్‌పై వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఆదివారం రాత్రి జరిగిన రెండో సూపర్–4 మ్యాచ్‌లో ఆ జట్టు 6 వికెట్ల తేడాతో పాకిస్థానీలను ఓడించింది.

దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ నిర్దేశించిన 172 పరుగుల లక్ష్యాన్ని 18.5 ఓవర్లలో 4 వికెట్లకు ఛేదించింది. 19వ ఓవర్‌లో షాహీన్ అఫ్రిది బౌలింగ్‌లో తిలక్ వర్మ ఒక సిక్స్, ఆపై ఒక ఫోర్ కొట్టి భారత్‌కు విజయాన్ని అందించాడు. అతను 19 బంతుల్లో 30 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు.

అభిషేక్ శర్మ 39 బంతుల్లో 74 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. అభిషేక్ 59 బంతుల్లో శుభ్‌మాన్ గిల్ (47)తో కలిసి 105 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. ఈ భాగస్వామ్యం భారతదేశం పరుగుల వేటకు దోహదపడింది.

అంతకుముందు ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకున్న భారత్.. పాకిస్తాన్ జట్టును 5 వికెట్ల నష్టానికి 171 పరుగులకే పరిమితం చేసింది. ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ 58 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. సైమ్ అయూబ్, మహ్మద్ నవాజ్ చెరో 21 పరుగులు చేశారు. భారత్ తరఫున శివమ్ దుబే రెండు వికెట్లు పడగొట్టాడు. హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్ చెరో వికెట్ తీశారు.

భారత్, పాక్ జట్ల ప్లేయింగ్ 11:

భారత్ (ప్లేయింగ్ %శ×%): అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సంజు శాంసన్(కీపర్), సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), తిలక్ వర్మ, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.

పాకిస్థాన్ (ప్లేయింగ్ %శ×%): సైమ్ అయూబ్, సాహిబ్జాదా ఫర్హాన్, ఫఖర్ జమాన్, సల్మాన్ అఘా(కెప్టెన్), హుస్సేన్ తలత్, మహ్మద్ హారీస్(కీపర్), మహ్మద్ నవాజ్, ఫహీమ్ అష్రఫ్, షాహీన్ అఫ్రిది, హారీస్ రవూఫ్, అబ్రార్ అహ్మద్.




## వివాదంగా మారిన ఫఖర్ జమాన్ ఔట్.. కలకలం రేపి శాంసన్ క్యాచ్..

ఆసియా కప్ 2025 సూపర్ 4 మ్యాచ్‌లో, పాకిస్తాన్ బ్యాట్స్‌మన్ ఫఖర్ జమాన్ కేవలం 14 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. భారత ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా నెమ్మదిగా వేసిన బంతితో అతన్ని ట్రాప్ చేసి సంజు శాంసన్ చేతికి క్యాచ్ ఇచ్చాడు. అయితే, అవుట్ అయిన తర్వాత, ఫఖర్ జమాన్ థర్డ్ అంపైర్ నిర్ణయంతో సంతోషంగా లేనందున తీవ్రంగా బాధపడ్డాడు. వాస్తవానికి, బంతి ఫఖర్ జమాన్ బ్యాట్ వెలుపలి అంచుకు చేరుకుంది. వికెట్ కీపర్ సంజు శాంసన్ బంతిని నేలపైకి లాగాడు. క్లీన్ క్యాచ్ కోసం తనిఖీ చేయడానికి ఆన్–ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్ సహాయం కోరారు. నిర్ణయం వచ్చినప్పుడు, ఫఖర్ జమాన్ షాక్ అయ్యాడు.సంజు శాంసన్ క్యాచ్‌ను థర్డ్ అంపైర్ పరిశీలించినప్పుడు, బంతి నేరుగా అతని గ్లోవ్స్‌లోకి వెళ్లి, ఫఖర్ జమాన్‌ను అవుట్ చేసిందని నిర్ధారించాడు. అయితే, థర్డ్ అంపైర్ నిర్ణయం ప్రకటించినప్పుడు పాక్ ప్లేయర్ షాక్ అయ్యాడు. అతను ఆన్–ఫీల్డ్ అంపైర్‌కు ఫిర్యాదు చేయడం ప్రారంభించాడు. సంజు శాంసన్ గ్లోవ్స్‌ను తాకే ముందు బంతి నేలను తాకిందని అతను భావించాడు. కానీ అలా జరగలేదు. పెవిలియన్‌కు తిరిగి వచ్చిన తర్వాత, ఫఖర్ జమాన్ తన ప్రధాన కోచ్ మైక్ హెస్సన్‌కు ఫిర్యాదు చేయడంతో పరిస్థితి మరింత తీవ్రమైంది. అతను నిర్ణయంతో సంతృప్తి చెందినట్లు కనిపించాడు. ఫఖర్ జమాన్ క్యాచ్ తీవ్ర వివాదానికి దారితీసింది. సోషల్ మీడియాలో పాకిస్తాన్ అభిమానులు ఈ క్యాచ్ చట్టవిరుద్ధమని అభివర్ణించారు. రీప్లేలలో ఫఖర్ జమాన్ క్యాచ్ స్పాట్ ఆన్ అని స్పష్టంగా కనిపించినప్పటికీ, అంపైర్ భారతదేశానికి అనుకూలంగా ఉన్నాడని అభిమానులు ఆరోపించారు. సంజు శాంసన్ అద్భుతమైన క్యాచ్ పట్టాడు. కానీ, టీం ఇండియా కూడా పవర్ ప్లేలో రెండు క్యాచ్ లను మిస్ చేసింది. మొదటి క్యాచ్ ను అభిషేక్ శర్మ థర్డ్ మ్యాన్ ఏరియాలో పడవేయగా, రెండవ క్యాచ్ ను కుల్దీప్ యాదవ్ ఫైన్ లెగ్ లో పడేశాడు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..